క్లుప్తంగా

ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న న్యాయవాది మురగేశన్‌రెడ్డి

పుత్తూరు: విద్యాహక్కు చట్టప్రకారం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది మురగేశన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మెయిన్ స్కూల్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన చట్టం, ప్రాథమిక హక్కులు, విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో వైఎస్సార్‌సీపీ గెలుపు



సంక్షేమ పథకాల డిస్ప్లే ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ శేఖర్‌రాజు

కార్వేటినగరం: రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తాయని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం-3లో ఏపీకీ జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు వందశాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎవరూ చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ కూడా జగనన్ననే ముఖ్యమంత్రిని చేస్తారని, అందుకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలే కారణమన్నారు. అనంతరం ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల డిస్ప్లేలను ఆవిష్కరించారు. అదేవిధంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలను, వివరిస్తూ, చంద్రబాబు గతంలో చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, చందురాజు, ఎంపీడీఓ మోహన్‌మురళి, ఈఓపీఆర్డీ లక్ష్మీపతి, ఈఓ పీఎస్ మణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిందుసేద్యంపై అవగాహన



డ్రిప్ ఇరిగేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

వెదురుకుప్పం: బిందుసేద్యం ద్వారా పంటలు సాగు చేయడం రైతులకు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ ప్రత్యేకాధికారి ఓఎస్‌డీ సరస్వతి అన్నారు. మంగళవారం మండలంలోని పచ్చికాపల్లం, టీకేఎం పురం, మొండివెంగనపల్లె గ్రామాల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేస్తే అన్నివిధాలా లాభదాయకమన్నారు. నీటి ఆదాతో పాటు రైతులకు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రభుత్వం రైతుల కు అనేక రకాల రాయితీలను ఇస్తున్నట్లు తెలిపా రు. భావితరాలను దృష్టిలో ఉంచుకుని డ్రిప్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట అధిక దిగుబడితో పాటు నీటి వృథాను అరికట్టడమే ప్రధాన ధ్యేయమన్నారు. రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎంఐఓ రమణారెడ్డి, ఎంఐఏఓ జయచంద్రారెడ్డి, ఎంఐసీఓ మనికంఠన్ రాజు, రైతులు పాల్గొన్నారు.

రాజాలంకరణలో స్కంధుడు



నగరి : పట్టణ పరిధిలోని కరకంఠేశ్వర స్వామి ఆలయంలో స్కంధషష్టి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం వళ్లీదేవసేనా సమేత సుబ్రమణ్యా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలంకరణ ఆలయ ప్రదక్షిణ చేశారు. స్వామివారికి రాజు అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం ఆలయ మండపం వద్ద ఉంచారు. భక్తులు అధికసంఖ్యలో ఈ పూజలకు హాజరయ్యారు. హారతి పూజలు, ఊంజల్ సేవ నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఉభయదారులకు ఆలయ మర్యాదలు చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ సంఘం వారు బిల్వార్చన నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం పర్యవేక్షించారు.

మంచి చేస్తున్నాం.. అందుకే జనంలో ఉన్నాం

- ప్రజలకు చేసిన మంచిని చెప్పే అవకాశం సీఎం జగనన్న కల్పించారు
- వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- మంత్రి ఆర్‌కే రోజా



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

నగరి : అందరికీ మంచి చేస్తున్నాం అందుకే జనం మధ్యకు ధైర్యంగా వస్తున్నాం.. ప్రజలకు ఏమి చేస్తున్నామో చెప్పే దమ్ము, ధైర్యం సీఎం జగనన్న కల్పించారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్రాజుకుప్పం సచివాలయ పరిధిలోని రామాపురం, కుప్పిరెడ్డి కండ్రిగ, జంగమాల కండ్రిగ, రాజుల కండ్రిగ గ్రామాల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి గడపలో ఆమె నివాసితులను ఆప్యాయంగా పలకరించారు. వారికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని క్షుణ్ణంగా వివరించారు. పథకాలు ఎలాంటి లోటుపాట్లు లేక అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మంత్రి దృష్టికి వచ్చిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి సిఫారసు లేకుండా పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులు చెప్పిన వాళ్లకే పథకాలు మంజూరు అయ్యేవన్నారు. సిఫార్సులతో పథకాలు అందే విధానాన్ని సీఎం జగనన్న కూకటివేళ్లతో పెకలించారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వారి ఖాతాల్లోకే లబ్ధి చేకూరుతోందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో పేదల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న తనను చేస్తున్న మరోమారు ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, డిల్లీ, సర్పంచ్ బాలప్రసాద్ రెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ హరి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, హౌసింగ్ డీఈ శంకరప్ప, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల అధికారులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం



బహుమతులతో విద్యార్థులు

వెదురుకుప్పం: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పిల్లలకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా రూ.5 వేల విలువ చేసే బహుమతులను వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. దాతల ప్రోత్సాహంతో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ప్రయత్నించాలని కోరారు. సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు తమ జీవితాలను మలుచుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను అభినందించారు.

సంక్షేమం కావాలంటే జగనన్నే రావాలి

- వైఎస్సార్‌సీపీ నేత రామ్‌ప్రసాద్‌రెడ్డి



పార్టీ జెండాను ఎగురవేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి? అంటే సంక్షేమం కొనసాగేందుకేనని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం వడమాలపేట మండలం బాలినాయుడు కండ్రిగ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. గ్రామంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తున్నారని చెప్పారు. ఇందుకు పచ్చమీడియా పనిగట్టుకుని ప్రచారం నిర్వహిస్తోందన్నారు. అనంతరం బాలినాయుడు కండ్రిగ గ్రామంలోనే రామ్‌ప్రసాద్‌రెడ్డి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, వైస్ ఎంపీపీ లోకేశ్వర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు, సింగిల్‌విండో చైర్మన్ సుధీర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, హేమాద్రిరెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పరంధామరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రంగనాథం, రవి తదితరులు పాల్గొన్నారు.


గురవారెడ్డి కుటుంబానికి పరామర్శ



మునెమ్మకు నివాళులు అర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.గురవారెడ్డి కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి పరామర్శించారు. గురవారెడ్డి తల్లి మునెమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మంగళవారం గ్రామంలో పర్యటించి మునెమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేవరగుడిపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి బావ సుబ్రమణ్యం రెడ్డి మృతి చెందడంతో అక్కడికెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతకుముందు ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజేష్ కూడా మునెమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురవారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, నేతలు భీమశంకర్‌రెడ్డి, రోశిరెడ్డి ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యం



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు

పెనుమూరు(కార్వేటినగరం): వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల పార్టీ కన్వీనర్ విజయకుమారొరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలవకుంట సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కన్వీనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలతారెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి, జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ అమీన్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని కొత్రకోన గ్రామ సచివాలయంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పూర్ణచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఎంపీపీ అనిత ప్రారంభించారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుభాషిణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నమరెడ్డి, వైస్ సర్పంచ్ కుమార్ నాయుడు, వైస్ ఎంపీపీ హరి బాబు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఈఓపీఆర్డీ రాఘవేంద్ర రాజు, జేసీఎస్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం : మండలంలోని నెలవాయి సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మణి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డును ప్రారంభించి, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచులు జయలక్ష్మి, ఐశ్వర్య, బిందుమాధవి, ఎంపీటీసీ సిద్ధయ్య, తహసీల్దార్ బెన్నూరాజు, ఎంపీడీఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని శ్రీకావేరిరాజుపురం సచివాలయ ఆవరణలో వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, మహేష్‌బాబు ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు



పాలసముద్రంలో..

అన్నలగన్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల విస్తరణాధికారి రమేష్, ఎంపీటీసీ గోవిందరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ వేణు, నాయకులు కేశవన్, కృష్ణయ్య, సుబ్రమణ్యంరెడ్డి, షణ్ముగరెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా వసంతోత్సవం



వసంతోత్సవానికి హాజరైన ఆలయ అధికారులు

చంద్రగిరి(తిరుచానూరు): కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గజవాహనం రోజున అమ్మవారికి వసంతోత్సవం(చందనోత్సవం) నిర్వహించడం సాంప్రదాయం. ఇందులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం స్నపన తిరుమంజనం అనంతరం 3 గంటలకు అమ్మవారిని ఆలయ ప్రదక్షిణగా సన్నిధి ముఖమండపానికి తీసుకొచ్చి కొలువుదీర్చారు. సాయంత్రం 3.30గంటలకు అమ్మవారిని స్వర్ణకమల తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగిస్తూ అర్చకులు, అధికారులు చందనం కలిపిన నీళ్లను భక్తులపై చల్లుతూ వసంతోత్సవం కనులపండువగా నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండండి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ దస్తగిరి

కార్వేటినగరం: ప్రజలను నమ్మించి మోసం చేసే చెడ్డీ గ్యాంగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ దస్తగిరి అన్నారు. మంగళవారం రాత్రి ఆయన కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలిలో స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ జనాన్ని మోసపూరిత మాటలతో నమ్మించి దొంగతనాలకు పాల్పడే గ్యాంగు తిరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. రాత్రి వేళలో తిరుగుతూ ఇళ్లవద్దకు వచ్చి వింత శబ్దాలు చేస్తే తలుపులు తీయవద్దని తెలియజేశారు. అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పుత్తూరు: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి అన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. అనంతరం హరి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ జీవితాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకుని, ఆయన స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అంతకుముందు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ మీనాకుమారి మాట్లాడుతూ వారోత్సవాల్లో తొలిరోజు జాతీయ పతాక ఆవిష్కరణ, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట, 17న కవి సమ్మేళనం, 18న వ్యాసరచన, క్రీడలు, క్విజ్ పోటీలు నిర్వహణ, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన, అక్షరాస్యత దినోత్సవం, వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు: వడమాలపేట గ్రంథాలయంలో మంగళవారం వారోత్సవాలను సర్పంచ్ మునెమ్మ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దీనకుమార్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ జీవితం గురించి వివరించారు.

నగరిలో..

నగరి : చాచా నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని హెచ్‌ఎం పి.మురళీకృష్ణ అన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముడిపల్లి హైస్కూల్‌లో వినూత్న రీతిలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి.మురళీకృష్ణతో పాటు ఉపాధ్యాయులు రూ.1,000 చొప్పున విరాళంగా వేసుకుని పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మిడ్ డే మీల్స్ మెనూతో పాటు చికెన్ గ్రేవీ వడ్డించారు. పిల్లలకు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి రూ.3 వేలు విలువజేసే బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

విజయపురంలో..

విజయపురం (నగరి) : విజయపురం మండలంలోని శ్రీహరిపురం హైస్కూల్‌లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూజీ చిత్రపటానికి హెచ్‌ఎం సోమశేఖర్ పూలమాలలు వేశారు.

గోవర్ధనమాల ధారణ

తిరుపతి రూరల్: తిరుపతికి సమీపంలోని విశ్వ ధర్మ పీఠం ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా గోవర్ధనమాల (శ్రీకృష్ణ దీక్ష) ధారణ కార్యక్రమం ప్రారంభం అయింది. కుంట్రపాకంలోని శ్రీకృష్ణ గీతామందిరంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు సోంప్రకాష్‌యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు వైఎస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గోవర్ధన మాల(శ్రీకృష్ణ దీక్ష) ధారణలో భాగంగా తులసిమాల, కంకణం, కడియం, ఉత్తరీయంతో భక్తులు దీక్షాధారణ చేశారు. ఈ సందర్భంగా సోంప్రకాష్‌యాదవ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ప్రకృతి ప్రేమికులుగా గోవర్ధన మాల కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వైఎస్ యాదవ్ మాట్లాడుతూ భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు బోధించిన బోధనలు కర్తవ్యం, ధర్మం, జీవకారుణ్యం సూత్రాలను కలిగి ఉంటాయని, జీవితానికి పర్యావరణ, నైతిక విధానాన్ని బలోపేతం చేస్తాయన్నారు. ఈ గోవర్ధన మాల గోవర్ధన పూజ (నవంబర్ 14) న ప్రారంభమై గీత జయంతి (డిసెంబర్ 23) వరకు (40 రోజులు) కొనసాగుతుందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మునస్వామి, విశ్వప్రకాశ్, పూర్ణచంద్రరావు, వాసుదేవయ్య, డాక్టర్ సమంత, జశ్వంత్ యాదవ్, మునిరాజు యాదవ్, ప్రొఫెసర్ మహేశ్వరి, రమణమ్మ, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



కార్వేటినగరం: వివిధ వేషధారణల్లో విద్యార్థులు



పాలసముద్రం: క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

కార్వేటినగరం: మండలంలోని డీఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నెహ్రూజయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రంజిత్‌కుమార్ మాట్లాడుతూ చాచా నెహ్రూను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నెహ్రూ పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక శ్రీకృష్ణ యువత ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ .ధనశేఖర్, పాఠశాల కమిటీ చైర్మన్ ద్రాక్షాయణి, ఉపాధ్యాయులు, పీడీ తిరుమలరాజు పలువురు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : నేటి బాలురే రేపటి పౌరులని బలిజకండ్రిగ హైస్కూల్ హెచ్‌ఎం మనోహర్ నాయుడు తెలిపారు. మంగళవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వకృత్వ, చిత్రలేఖనం, వ్యాచరచన, క్రీడా పోటీల్లో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం మనోహర్ నాయుడు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టం అందువల్ల ఆయన జన్మించిన 1889 నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.

జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలకేంద్రంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రామ పంచాయతీ సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం మంగళవారం సరస్వతీ దేవి అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రారభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలన్నారు.

ప్రజల కోసమే జగన్ కావాలి



పుత్తూరు: సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న పార్టీ పరిశీలకులు మధుసూదన్ రెడ్డి

- ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారు ?
- నగరి వైఎస్సార్‌సీపీ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి

పుత్తూరు/విజయపురం (నగరి) : ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి ? ప్రతి పేదవాడి సంక్షేమం , అభివృద్ధి కోసమని నగరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పుత్తూరు మండలం కృష్ణసముద్రం గ్రామంలో, విజయపురం మండలం సూరికాపురం గ్రామంలో జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధి వివరాల బోర్డును ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లబ్ధి ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని తేల్చి చెప్పారు. ఇందుకు పార్టీ శ్రేణులు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు తమవంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోవిందస్వామిరెడ్డి, ఎంపీపీ మునివేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, సర్పంచులు దయ, కుమార్ స్వామి, నాయకులు రాజా, ప్రభు, విజయపురం మండల పార్టీ అధ్యక్షుడు గోపినాథ్, ఎంపీటీసీ రాజగోపాల్, సర్పంచ్ కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కాలనీలో..

మున్సిపాలిటీలోని 3వ వార్డు సత్యనారాయణ కాలనీ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో అందించిన సంక్షేమ లబ్ధి వివరాల బోర్డును మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. సచివాలయ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: ప్రజలకు అన్నివిధాలా అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులో తీసుకువచ్చినందుకే జగనన్నే మళ్లీ కావాలి అని ఎంపీపీ దీప అన్నారు. మండలంలోని అగరం గ్రామ పంచాయతీలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజేష్, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, సర్పంచ్ చెల్లమ్మ, మండల కన్వీనర్ వేణురాజు, కోఆప్షన్ సభ్యులు అనిల్, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి పాల్గొన్నారు.